**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 20 మార్చి 2025 పేజీలు : 5 వేల : 2.00


## దివి నుంచి భువికి

### సేఫ్‌గా ల్యాండయిన సునీతా విలియమ్స్



**మన వార్త** వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్ గా ల్యాండ్ అయ్యారు.డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది.ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్రూ-9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా x, యూట్యూబ్, NASAలో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు స్పేస్‌ఎక్స్ క్రూ-9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు.

## పాడి రైతులకు గుడ్ న్యూస్


### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం




**మన వార్త** పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది.ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం (మార్చి 19) జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## టెన్త్ పరీక్షలు రాసేవారికి అలర్ట్




ఎల్లుండి నుంచి ప్రారంభమయ్యే టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ప్రశ్నాపత్రంపై క్యూఆర్ కోడ్తో పాటు సీరియల్ నంబర్ను ముద్రిస్తున్నారు. 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇవ్వనున్నారు. అదనపు షీట్లు ఇవ్వరు. ఉ.9.30 గం.కు పరీక్ష ప్రారంభం కానుండగా 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తారు. హాల్ టికెట్లు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

## హైదరాబాద్ లో చిన్న పిల్లలను

### అమ్మే అంతరాష్ట్ర ముఠా అరెస్ట్




చిన్న పిల్లల అమ్మే అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. 9 మంది నిందితులతో పాటు 18 మంది పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.పిల్లల అమ్మకాల్లో కీలక నిందితురాలు సోము అమూల్యను అరెస్ట్ చేసిన పోలీసులు మీడియా మందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీ సుధీర్ బాబు మీడియాకు వివరాలు వెల్లడించారు.పిల్లల విక్రయాల కేసులో మొత్తం ఇప్పటివరకు 27 మంది నిందితులను అరెస్ట్ చేశాం. ఈ ముఠా నుంచి 10 మంది చిన్నారులను పోలీసులు రెస్క్యూ చేశారు. కాపాడిన చిన్నారుల్లో ఆరుగురు బాలికలు, 4 బాలురు ఉన్నారు. ఈ ముఠా మహారాష్ట్ర, యూపీ , ఛతీస్ ఘడ్ లో పిల్లను సేకరించి.. వెస్ట్ బెంగాల్ , తమిళనాడు , కర్ణాటక, ఏపీ, తెలంగాణాలో పిల్లలను అమ్ముతోంది. ఇప్పటి వరకు 18 మంది చిన్నారులను ఈ ముఠా అమ్మింది.కీలక నిందితురాలు అమూల్య 10 మంది చిన్నారులను అమ్మింది. అమూల్య , దీప్తి కలిసి మరో 8 మందిని అమ్మినట్లు గుర్తించాం. మగ శిశువులను నాలుగు నుంచి ఆరు లక్షల మధ్య ఆడ శిశువులను రెండు నుంచి నాలుగు లక్షల మధ్య అమ్ముతున్నారు. ఆడ శిశులను రెండు నుంచి మూడు లక్షల మధ్య కొనుగోలు చేసి మూడు నాలుగు లక్షలకు మళ్లీ అమ్ముతున్నారు. అలాగే మగ శిశువులను నాలుగు నుంచి ఐదు లక్షల మధ్య కొనుగోలు చేసి ఐదు నుంచి ఆరు లక్షల మధ్య అమ్ముతున్నారు. మొత్తం 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. 16 మందిని రెస్క్యూ చేశాం. ఇంకా 9 మందిని రెస్క్యూ చేయాల్సి ఉంది.ముఠాలో కీలక నిందితురాలు అమూల్య ఆశా వర్కర్ గా పనిచేస్తుంది. దత్తతా అనేది లీగల్ గా జరగడం లేదు, ఇదంతా చట్ట విరుద్ధంగా జరుగుతోంది. జేజే యాక్ట్ ప్రకారం ఆన్ లైన్లో వివరాలను ఎంటర్ చేసి ఆ తర్వాత చిన్నారులను దత్తత తీసుకోవాలి. ఇలా కాకుండా ఏ విధంగా దత్తత తీసుకున్నా చట్ట విరుద్ధమే. అని సీపీ హెచ్చరించారు.

## బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదింప చేయడం

## తెలంగాణ బీసీల విజయం

**-న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది...**
**-అమలు చేసే వరకు సమైక్యంగా పోరాడాల్సిన అవసరం బీసీలపై ఉంది...**
**-రాష్ట్ర బీసీల గొంతుకగా పోరాటం చేసిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు...**
**-మండలిలో మత్స్య కార్మికుల సమస్యలు లేవనెత్తిన బిఆర్ఎస్...**
**-బిఆర్ఎస్ లీగల్ సెల్ నేత, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్...**



**గజ్వేల్ మార్చి 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం తెలంగాణ బీసీ కులాల విజయమని, అలాగే రాష్ట్ర%శీ%లో బీసీలను సమైక్యం చేస్తూ వెనకబడిన వర్గాల గొంతుకగా పోరాటం చేసిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలని బిఆర్ఎస్ లీగల్ నేత, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలు సరిగా లేకపోవడంతో రిజర్వేషన్ల వర్తింపులో నష్టపోయే ప్రమాదము%శీ%దని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత ఇచ్చేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. రాజ్యాంగం కింద సమానత కోసం రిజర్వేషన్లు, చట్టం చేసే అధికారం ఉన్నప్పటికీ అమలుతోనే సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరగబోయే నియామకాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అయితే వివిధ రంగాలలో అవకాశం కోసం కొన్ని రాష్ట్రాలలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆయితే బీసీ బిల్లు అమలులో న్యాయపరమైన చిక్కులు సృష్టించి బీసీలను మోసగించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం వేర్వేరుగా బిల్లులు పెట్టాలని, బీసీలకు అన్యాయం జరగకుండా అన్ని పార్టీలు స్పష్టమైన వైఖరితో ఉండాలని కోరారు. బిసి బిల్లు ఆమోదం యునైటెడ్ పూలే ఫ్రంట్ విజయంగా భావిస్తుండగా, తెలంగాణ బీసీ సమాజం, యునైటెడ్ పూలే ఫ్రంట్, కుల సంఘాల నేతలు సంబరాలు చేసి భవిష్యత్తులో బీసీలకు మోసం జరగకుండా చూడాలని, బిసి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడుదామని తెలిపారు. అలాగే మత్స్య కార్మికుల సమస్యలపై మండలిలో ఎమ్మెల్సీ కవిత వివిధ అంశాలు లేవనెత్తి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లు వివరించారు.

## వేసవిలో ప్రజలకు చల్లని కబురు

### తెలంగాణలో వర్షాలు



తెలంగాణలో ఈ నెల 22న పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎమ్డీ హైదరాబాద్ తెలిపింది. జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 21, 23న తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయని వివరించింది. ప్రస్తుతం తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలి



**-ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 19(మన వార్తా ప్రతినిధి )**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉదయం పూట టిఫిన్ సౌకర్యం కల్పించాలని కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి సివిల్ కార్యాలయం వద్ద బుధవారం నాడు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికులు తమకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ తో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో పాటుగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా టిఫిన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి ఉన్నతాధికారులు నిర్ణయించినప్పటికీ స్థానికంగా కొన్ని పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా ఉదయం పూట సుదూర ప్రాంతాల నుండి వచ్చి విధులు నిర్వహిస్తూ ఉంటారని వీరికి సరైన టిఫిన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సింగరేణి యాజమాన్యం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు రైటర్ బస్తి మరియు ఇల్లందు బంగ్లోస్ తదితర పని ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ టిఫిన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైటర్ బస్తి హౌస్ కిపింగ్, సివిక్, వాటర్ సప్లై విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటియుసి నాయకులు సింగరేణి పర్సనల్ విభాగం అధికారులకు,సివిల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేసిన బిజెపి నాయకుడు సురేష్



**గజ్వేల్ మార్చు 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు బుదవారం గజ్వేల్ నియోజకవర్గం బిజేపి యువ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు సెల్ ఫోన్ల కు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,నాయకులు పంజాల నర్సింలు గౌడ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 19 (మన వార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ శాలువా కప్పి, కేక్ కట్ చేసి గణేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు మరెన్నో వేడుకలు జరుపుకొని జీవితంలో, రాజకీయాల్లో పైకి రావాలని రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు. మంచి భవిష్యత్ ఉన్న నాయకులు గణేష్ ముదిరాజ్ అని, సేవా, సామజిక రంగాల్లో ఎప్పుడు ముందుంటారని ఆయన సేవలను కొనియాడారు. అంగరంగ వైభవంగా జరిపిన ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, కొంచె శివరాజ్ ముదిరాజ్, నర్సింగ్ రావు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**-ఎమ్మార్పీఎన్ మండల అధ్యక్షులు మంద రాజు...**

**ఇల్లంతకుంట మార్చి 19 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపి బిల్లును ఆమోదం తెలిపిన నేపథ్యంలో పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి బుధవారం రోజున పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్,ఉపాధ్యక్షులు సురేష్ ,బొడ్డు వెంకటేశం,జిల్లా కో కన్వీనర్ రాకేష్ జిల్లా ఎంఎస్పి ప్రతినిధి గుండ్రటి రాజు అంబేద్కర్ కమిటి అధ్యక్షులు తాడకపెల్లి భూమయ్య,సీనియర్ నాయకులు,రగటి దేవదాస్,మచ్చ రాజేశం,కాసు పాక శంకర్,బడుగు లింగం,కాసుపాక రాములు,పరునంది మోహన్,కళాకారుల సంఘం ఉపాధ్యక్షులు పసుల బాలరాజు,దొంతి మల్లయ్య,అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాదిగ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా ఉద్యమ పోరాట కల నెరవేరింది

**-మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం...**

**-పద్మశ్రీ మందకృష్ణ ఉద్యమం పోరాట నిదర్శనం ఎస్సీ వర్గీకరణ బిల్లు నిన్న అసెంబ్లీలో ఆమోదం పొందడం...**



**ఎల్కతుర్తి మార్చి19( మన వార్త ప్రతినిధి)**

ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రం లోని బస్టాండ్ కూడాలి వద్ద మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 ఏళ్లుగా ఉద్యమ పోరాటానికి నిన్నటితో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలపడం జరిగింది. బిల్లు ఆమోదం పొందడంతో ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు వీర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు: బొంకూరి కార్తీక్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి: అడ్డూరి అనిల్ మాదిగ,కార్యదర్శి: సురేష్ మాదిగ, అలాగే గ్రామ, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు: రమేష్, వంశి, శ్రీకాంత్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్త బస్సు రూట్ లను ఏర్పాటు చేయాలి....



**-మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..**

**మల్కాజ్గిరి మార్చి 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో కొత్త బస్సు రూటులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ రద్దు చేసిన కొన్ని రోడ్లలో సర్వీసులను పునరుద్ధరించాలని. అదేవిధంగా బస్సు షెల్టర్లు కూడా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో రోజురోజుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతుందన్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఇదివరకే ఆర్టీసీ అధికారులకు సంబంధిత మంత్రివర్యులకు గతంలోనే సమస్య తీవ్రతను వివరిస్తూ వినతి పత్రాలు అందిస్తారు.బుధవారం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భముగా మరోసారి సమస్యను గుర్తుచేస్తూ వినతి పత్రం అందజేశారు.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరిన బస్సు రూట్.మచ్చ బొల్లారం నుండి చార్మినార్. మచ్చ బొల్లారం నుండి ఈసీఐఎల్.మచ్చ బొల్లారం నుండి నానక్ రామ్ గూడ వయా సుచిత్ర. మచ్చ బొల్లారం నుండి మెహిందీపట్నం.కౌకూర్ నుండి ఈసీఐఎల్ వయా యాప్రాల్ అమ్ముగూడ భవన్స్ కాలేజ్. బాలాజీ నగర్ నుండి ఈసీఐఎల్ వయా యాప్రాల్. వినాయక్ నగర్ డివిజన్. సికింద్రాబాద్ నుండి కాకతీయ నగర్ వయా సాయినాథ్ పురం.మౌలాలి డివిజన్.ఆర్టీసీ కాలనీ నుండి ఈసీఐఎల్.మహాత్మా గాంధీ నగర్ నుండి ఈసీఐఎల్. ఈసీఐఎల్ నుండి అఫ్జల్గంజ్ వయా ఆర్టీసీ కాలనీ. గౌతమ్ నగర్ డివిజన్. సికింద్రాబాద్ నుండి ఐఎన్ నగర్ వయా మహేంద్ర హిల్స్ రామాంజనేయ నగర్.బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరిన బస్ స్టాప్లు గొల్ల కపుల్స్ స్టేషన్ అల్వాల్ వద్ద. మిర్యాలగూడ సాయి నగర్ ఎక్స్ రోడ్యాప్రాల్ గవర్నమెంట్ స్కూల్ వద్ద నేరేడ్మెట్ బాపూజీ నగర్. యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు ఎం.ఆర్.కృష్ణ న్ విగ్రహం వద్ద. అదనపు బస్ సర్వీస్ లు కల్పించాలని కోరిన రూట్లు సికింద్రాబాద్ నుండి ఈసీఐఎల్ 16 ఏ అండ్ ఎస్. సికింద్రాబాద్ నుండి మల్కాజ్గిరి సికింద్రాబాద్ నుండి వెంకటాపురం సికింద్రాబాద్ నుండి ఈశ్వర్ నగర్ 25పునరుద్ధరించాలని కోరిన బస్సు రూట్ సికింద్రాబాద్ నుండి ఈసీఐఎల్ 16 ఏ ఎస్ కోరుతూ వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు



**-రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత....**

**-ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి....**

**-సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 19 (మనవార్త)**

టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ సూచించారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ బోడ శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మనోభావాలు దెబ్బతీసే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు...




**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట మార్చి 19 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కమటం శ్రీధర్ పసుల బాబు అనే ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో వాట్సాప్ మరియు ఫేస్ బుక్ లో ఆసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వివరాల ప్రకారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాత వీడియోస్ ను అసభ్యకరంగా ఎడిట్ చేసి ఇతరులను రెచ్చగొట్టే విధంగా పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కముటం శ్రీధర్ అనే అతడు వాట్సాప్ లో మరియు అదే గ్రామానికి చెందిన పసుల బాబు అనే వ్యక్తి పేస్ బుక్ లో పోస్ట్ పెట్టి ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేసినారాని ఇల్లంతకుంట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి బుధవారం రోజున దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా,వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో మరియు వాట్సాప్ గ్రూపులలో వీడియోస్ గాని,అసభ్యకరమైన,రెచ్చగొట్టే రాతలు రాసి పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్ట ప్రకారంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,స్థానిక ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలి...




**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట మార్చి 19 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు యువకులు ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్స్ తోటి ఎంతోమంది ఎన్నో కుటుంబాల యువకులు ఆన్లైన్ గేమ్స్ కి అలవాటు పడి బెట్టింగుల తో డబ్బులు పోగొట్టుకొని ఏం చేయాలో తెలవక మరణించినట్లు ఎన్నో సంఘటనలు చూశాం.కాబట్టి ఈ ఆన్లైన్ గేమ్ లకు యువత దూరంగా ఉండాలని ఆకర్షించే ఆఫర్లతో వలవేసి సర్వం దోచేస్తారు మొదట లాభాలు చూపించి గేమ్ కి బానిసలు చేస్తారు.మీ అత్యాశను ఆసరా చేసుకొని ఖాత కాళీ చేస్తారు,ఆన్లైన్ గేమ్స్ కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది ఇలాంటి యాప్స్ డౌన్లోడ్ చేసుకోవద్దు గేమ్స్ కు బానిస కావద్దని తెలియజేశారు.అలాగే తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారని చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడవలసిన బాధ్యత మీలో ఎంతో ముఖ్యమని తల్లిదండ్రులకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు వలిగొండ మండలంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకిత భావంతో పని చేయాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ.పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ని బ్బందిని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 2025-26 బడ్జెట్ అంకెల గారడి...



**-బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ అంకెల గారడి..3 లక్షల 4 వేల 960 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ అంకెల గారిడిగా ఉందన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. గత ఏడాది రూ. 70 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఉన్నదని సి ఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. గత ఏడాది రూ. 49 వేల కోట్లతో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపు చేయగా , ఇప్పుడు 24 వేల 439 కోట్లతో కేటాయింపు చేశారన్నారు. ఇది ఎలా వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రశ్నించారు. 50 లక్షల కుటుంబాలకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నామని చెబుతున్న కనీసం 25 లక్షలకు మించడం లేదన్నారు. 43 లక్షల కుటుంబాలకు రూ. 500 కు గ్యాస్ సరాపర చేస్తున్నామన్నా.. అది 25 లక్షల కుటుంబాలకు మించడం లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా అన్ని అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిపాటి అయ్యిందన్నారు. రైతు భరోసా 18 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించామని చెప్పిన 3,400 కోట్లు ఇచ్చి రైతులను మోసం చేసారు. ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున గత సంవత్సరం ప్రకటించి ఇప్పటికీ అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. అదే విధంగా ఎన్నికల్లో పేదలకు కొత్త రేషన్ కార్డులు , సన్న బియ్యం ఇస్తామని ప్రకటించిన అమలుకు నోచుకోలేదు. ఆసరా పింఛన్ల పెంపు కోసం బడ్జెట్లో కేటాయింపు జరగకపోగా , ఆరు గ్యారంటీల అమలు అటకెక్కి పోగా , కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లకు తులం బంగారం , ఆడబిడ్డలకు స్కూటీల ఊసే లేదు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను రైతులను మోసం చేసే విధంగా ఉందని దుయ్యబట్టారు.

## అంకెల గారడి రాష్ట్ర బడ్జెట్...



**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ అంకెల గారడిగా ఉన్నదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రోజు విలేకరులతో ఆయన మాట్లాడారు. 3 లక్షల 4 వేల 960 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారిడి గా ఉందన్నారు. గత ఏడాది రూ. 70 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఉన్నదని స్వయంగా సి ఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ఏడాది రూ. 49 వేల కోట్లతో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపు చేయగా..ఇప్పుడు 24 వేల 439 కోట్లతో కేటాయింపు చేశారన్నారు. ఇది ఏ విధంగా వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. 50 లక్షల కుటుంబాలకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నామన్నారు..కనీసం 25 లక్షలకు మించడం లేదు..43 లక్షల కుటుంబాలకు రూ. 500 లకు గ్యాస్ సరాపర చేస్తున్న..అది 25 లక్షల కుటుంబాలకు కూడా మించడం లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు పరిపాటి అయిందని , రైతు భరోసా 18 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించామని చెప్పిన 3,400 కోట్లు ఇచ్చి రైతులను మోసం చేసారు. ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున గత సంవత్సరం ప్రకటించి ఇప్పటికీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.ఆయిల్ ఫామ్ సాగు కోసం గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించి వినియోగించిదన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పేదలకు కొత్త రేషన్ కార్డులు , సన్న బియ్యం ఇస్తామని ప్రకటించిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఆసరా పింఛన్ల పెంపు కోసం బడ్జెట్లో కేటాయింపు చేయకపోగా , ఆరు గ్యారంటీల అమలు అటకెక్కి హేళన చేస్తుందని , కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లకు తులం బంగారం మాయం. ఆడబిడ్డలకు స్కూటీ ల ఊసే లేదు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను రైతులను మోసం చేసే విధంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు.

## ఈ బడ్జెట్ తెలంగాణ రైసింగ్ కు సూచిక



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రబడ్జెట్ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాలకు అనుకూలంగా భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ చూసి బీఆర్ఎస్ పార్టీ జీర్ణించు కోలేక బడ్జెట్ పై విమర్శలు చేస్తోందన్నారు. పేద , బడుగు , రైతు , విద్య కోసం , మహిళలకు ఉపయోగపడేలా ఉన్న ఈ బడ్జెట్ ను జీర్ణించుకోలేక పోతున్నారని , రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాల్లర్ కు చేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారని తెలిపారు. బడ్జెట్ లో మహిళలకు , రైతులకు , విద్య కోసం పెద్దపీట వేస్తున్నమని , యువతకి యువ వికాసం పై కూడా బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు. గతంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వాళ్లు తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ కూని చేసిందన్నారు. కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం చేశారు. మామా అల్లుడు , బామ్మర్ది కలిసి తెలంగాణను మోసం చేశారు. తాము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైసింగ్ తెలంగాణకు సూచిక అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తెలిపారు.

## విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**గంభీరావుపేట మార్చి 19 మన వార్త ప్రతినిధి,**

**-గుండేల్లి కళ్యాణ్ కుమార్..**

ఎస్ ఎఫ్ ఐ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడురాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సరికాదని మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి 23 వేల 108 కోట్లు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అన్నారు ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ కు సంబంధించింది 8 వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.57 % మాత్రమే నిధులు కేటాయించారన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాలు యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే 30% నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతాయి అన్నారు రాను రాను విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రినీ కేటాయించి, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉద్యమాలు చేస్తామన్నారు.

## నిరుపేదకు 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత...



**ఇల్లంతకుంట మార్చి 19 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజు అనే నిరుపేద యువకుడు గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడని.రాజు కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి వారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే నవీన్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఆరోగ్య ప్రదాత డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ కు విషయాన్ని తెలియజేయడంతో స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో బిజీగా ఉన్న తక్షణమే స్పందిస్తూ,రాజు ను హైదరాబాదులోని నిమ్స్ లో అడ్మిట్ చేయాలని తెలిపారు.అక్కడ వైద్యులు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రంగా అనారోగ్యంగా ఉన్నాడని తెలపడంతో,వెంటనే ఎమ్మెల్యే 2 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేశారు.ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ శ్రీ గుడిసె ఐలయ్య వారి సమక్షంలో బుధవారం రోజున నిమ్స్ హాస్పిటల్లో ఎల్ఓసిని అందజేశారు.ఈ కార్యక్రమంలో కీర్తి వేణు,పసుల కేశవులు,మాజీ సర్పంచ్ పల్లే రాజశేఖర్ పాల్గొన్నారు.అడగగానే వెంటనే స్పందించి 2లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేసిన మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ కు కుటుంబీకులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆహార భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి..



**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఆహార భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ , జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ ,జిల్లా అధికారులతో కలిసి డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో ప్రజలకు అందించే ఫుడ్ విధానాలపై ఈ కమిటీ విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుందిప్రజలకు , ఆహారం అందించే హోటల్లలోను , హాస్టల్లోనూ పాఠశాలలలోనూ , ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ పాల కేంద్రాలలోనూ బేకరీలలోనూ , స్వీట్ హౌస్లలోనూ ఇతరత్ర కేంద్రాలలో అందించే ఆహార పదార్థాలలో ఎలాంటి కల్తీ జరగకూడదని రంగులను కానీ , నాణ్యత లోపించిన పదార్థాలను కానీ , నూనెలను కానీ , కుళ్లి పోయిన పదార్థాలను కానీ , కల్తీ అయిన పాలను కానీ , కల్తీ అయిన సీట్లను కానీ కూరగాయలకు రంగులు అద్దడం కానీ చేసిట్లయితే చట్టరీత్యా తప్పక శిక్ష అనుభవించాల్సి వస్తుందనిప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యవంతమైనవిగా శుభ్రమైనవిగా , నాణ్య మైనవిగా అందించాలి "ఎఫ్ ఎస్ ఐ" లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని ఆర్గానిక్ ఫుడ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు దాని వైపు మొగ్గు చూపాలని ప్రజలు ఆ పంటలను అత్యధికంగా పండించుటకు ప్రయత్నించాలని , ఆహారం కల్తీ వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు రోగాలు వస్తున్నాయి..కాబట్టి ప్రజలకు అందించే ఏ తిను పదార్థాలైనా కల్తీ లేకుండా నాణ్యమైనవిగా శుభ్రమైనవిగా ఆరోగ్యవంతమైనవిగా అందించాలని లేనిచో వారిపైన చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అందరి సమిష్టి బాధ్యత , సురక్షిత ఆహారం అందించడంలో అధికారులు అందర సమన్వయంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేఫ్టీ అధికారి స్వాతి , సుమన్ కళ్యాణ్ , బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య , వ్యవసాయ అధికారి గోపాల్ , డిప్యూటీ సివిల్ సప్లై అధికారులు రోజా రాణి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో పాలభిషేకం



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి దామోదర నరసింహ మండల పార్టీ నాయకులు పాలాభిషేకలు చేయడం జరిగింది...**

**-ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు...**

**ఎల్కతుర్తి మార్చి19( మన వార్త ప్రతినిధి)**

ఈరోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు దళితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజీ, సింగిల్ గుండా చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, మరియు పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బీసీ రిజర్వేషన్ పట్ల హర్షం ....



**జమ్మికుంట, మార్చి 19( మన వార్త ప్రతినిధి):**

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశిని కోటి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొరేం శ్రీనివాస్ ఎన్నిక..



**వీణవంక మార్చి 19( మన వార్త ప్రతినిధి):**

**-వీణవంక పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొరేం శ్రీనివాస్ ఎన్నికయ్యారు.**

వీణవంక మండల కేంద్రానికి చెందిన వొరేం శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీ మనుగడ కోసం పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీణవంకలో గ్రామ శాఖ అధ్యక్షునిగా వొరేం శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వొరేం శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియమకానికి కృషిచేసిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు ఒడితల ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కొరకు వాహర్నిశలు కష్టపడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు




**వాజేడు మార్చి 19 మనవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఆనంద్ రావు అధ్యక్షతన స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంబరాన్నంటిన సంబరాలతో జరిగింది. ఇందులో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులు వారి యొక్క గత స్మృతులను, అనుభవాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఉన్నటువంటి బంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పాఠశాల విద్య పూర్తి అయిన అనంతరం ఉన్నత విద్య కోసమై కళాశాల లో జాయిన్ అయి అనంతరం ఉన్నత విద్యావంతులై ఈ గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. అలాగే గతంలో ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లినటువంటి కుడుముల వంశీని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు,పాటలతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులను అలరించారు. పరీక్ష రాయబోయేటువంటి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరీక్ష ప్యాడ్లు బహుకరించగా చిలుకూరి బాలాజీ స్వచ్ఛంద సంస్థ పంపించిన పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపన్యాసాలను కొనసాగించారు. ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్,చల్లగురుకుల మల్లయ్య, కోకిల శ్రీరంగం,రాజేష్ సిండే ,ఆనందం, కుమార్ బాబు, కంచు ప్రభాకర్, శ్రీకాంత్, వర్షియా రాజ్యలక్ష్మి, మరియు అమ్మాజీ రాణి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆస్తి పన్నులలో మొదటి స్థానంలో జమ్మికుంట మొదటి స్థానం



**-కమిషనర్ ను అభినందించిన అధికారులు..**

**జమ్మికుంట:మార్చి 19( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో నూటికి నూరు శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం అడిషనల్ కలెక్టర్, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం సంతోషకరమని అన్నారు. పన్నుల వసూళ్లలో సహకరించిన పట్టణ ప్రముఖులకు,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న, మాజీ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఇ నరేష్, టీపీఓ శ్రీధర్, జే ఏ ఓ రాజశేఖర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వాణి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుకలకు తెలంగాణ వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు



**-డర్ర దామోదర్, తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్...**

**వాజేడు మార్చి 19 మనవార్త**

అన్న ప్రసన్న వేడుకలకు హాజరైన తెలంగాణ వాడబలిజ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్,తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్ వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో బుధవారం రోజున బొల్లె ప్రశాంత్,అనూష దంపతుల కూతురు రోహణ అన్సు,అన్నప్రాసన వేడుకలలో పాల్గొన్నారు. రోహణ అన్సు అన్న ప్రసన్న వేడుకలలో చిన్నారిని ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య,మండల వర్కింగ్ ప్రసిడెంట్ బొల్లె ఆదినారాయణ,మండల కోశాధికారి పానేం సురేష్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ తోట ప్రశాంత్,బొల్లె రమేష్, అచ్చునూరి కిషన్,పానేం ప్రసాద్,అల్లి సూరిబాబు, గౌరారరాపు నాగేశ్వరావు,బొల్లె సునీల్,మండల అధ్యక్షులు గార నాగార్జునరావు,మండల ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


## రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**వేములవాడ మార్చి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం స్వామి వారి రథోత్సవం లో పాల్గొన్నారు..

## వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**-జిల్లా బిజెపి నేతలతో కలిసి స్వాగతం పలికిన పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్...**

**వేములవాడ మార్చి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన అనంతరం అంజిరెడ్డి మొట్టమొదటిసారిగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్వామి వారి దర్శనానికి కుటుంబ సమేతంగా తరలి వెళ్లారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పేరుతో శాంక్షన్ అయిన పాత ట్రైకార్ లోన్స్ ఎత్తివేస్తే తీవ్రపరిణామాలుంటాయ్తివేస్తే తీవ్రపరిణామాలుంటాయి



**-తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకిని రాజు, కూతాడి రవికుమార్..**

**హుజురాబాద్,మార్చి 19( మన వార్త ప్రతినిధి):**

రాజీవ్ యువ వికాసం పేరుతో శాంక్షన్ అయిన పాత ట్రైకార్ లోన్స్ ఎత్తివేస్తే తీవ్ర పరిణామాలుంటాయని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకిని రాజు, కూతాడి రవికుమార్ లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 6000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించింది. కానీ గత ప్రభుత్వంలో ఎస్టీ కార్పొరేషన్లలో వేలాది ఆదివాసి గిరిజన యువత రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. 2019-20 సంవత్సరాల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఎస్టీ కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి. గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి శాంక్షన్ లిస్ట్ తో పాటు219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ట్రై కార్ లోన్స్ కు సంబంధించిన వేలాదిమంది ఆదివాసి గిరిజన లబ్ధిదారుల శాంక్షన్ లిస్టు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిస్తే ఇంతవరకు కూడా కోట్లాది రూపాయల బకాయిలను విడుదల చేయకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే%% హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం ఎస్టీ కార్పొరేషన్లలో శాంక్షన్ అయినా లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళనకు గురవుతారని పేర్కొన్నారు. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. ఎందుకంటే రుణం తీసుకోకపోయినా శాంక్షన్ అయినట్టు ఒక్కసారి ఆన్లైన్ దరఖాస్తుల్లో ఎక్కిన తర్వాత తిరిగి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నా రిజెక్ట్ అవుతుందన్నారు. దీనితో వేలాది ఆదివాసి గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించిందన్నారు. దీనికి 6వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నట్లు తెలిపిందని, గతంలో యూనిట్ కాస్ట్ 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఎస్టీ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణం విడుదల చేసి చెక్కుల రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలన్నారు.

## ఈద్గా,ఖబ్రస్థాన్ లలో చెత్తా చెదారం శుభ్రం చేయించాలి



**మార్చి 19 మన వార్తా ప్రతినిధి**

**-కల్వకుర్తి మస్జీద్ కమిటీ సభ్యులు...**

**-మున్సిపాలిటీ కమీషనర్ కు వినతిపత్రం అందజేత...**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా,ఖబ్రస్థాన్ లలో పేరుకుపోయిన చెత్తా చెదారం శుభ్రం చేయించాలని కల్వకుర్తి మస్జీద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ షేక్ మహమూద్,ఏఈ మహమ్మద్ షబ్బీర్ లకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులు ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందని తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఈద్గాలతో పాటు ఖబ్రస్థాన్ లను శుభ్రం చేయించాలని మున్సిపాలిటీ అధికారులను కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జామే మస్జీద్ కమిటీ ఇంచార్జీ జాహేద్,అల్విజాన్ మజీద్ కమిటీ ఇంచార్జీ మీర్ తహేర్అలీ,సభ్యులు మొహమ్మద్ ఫరూక్ అలీ, అశ్వాక్,అఖిల్,ఇమ్రాన్అలీ, మహ్మద్ గౌస్,కమాల్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పిటల్ లోపెద్దస్కాంజరుగుతుంది



**-మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్...**

**-గర్భిణీ స్త్రీల చావులకు కారకులు అవుతున్న కల్వకుర్తి ప్రభుత్వ డాక్టర్లు...**

**-మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ్...**

**మార్చ్ 19 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణం లోని ప్రభుత్వ ఆస్పిటల్ యమలోకాన్ని తలపిస్తుంది. పది సంవత్సరాల నుండి ప్రభుత్వ డాక్టర్ల. నర్సుల నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది గర్భిణీ స్త్రీలు. చిన్నపిల్లలు చనిపోతున్న ఏ ప్రజా ప్రతినిధి పట్టించుకున్న పాపాన పోలేదని ప్రభుత్వ డాక్టర్లకు ఎదురు తిరిగితే వారి సంగతులు అంతే ఇటు ప్రజాప్రతినిధుల అండదండలు అటు అధికారులు అండదండలతో ప్రభుత్వ డాక్టర్లలను నిలదీసిన వారిపై టార్గెట్ చేసి కేసులు చేస్తామని బెదిరించడం అలవాటుగా మారిన ప్రభుత్వ డాక్టర్లు. ఈ విషయంపై మండిపడ్డ మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఆయన మాట్లాడుతూ డెలివరీ వస్తే చావులే తప్ప బతికిన పాపనా పోలేదని ప్రభుత్వ హాస్పిటల్ లు పేదలకు అందుబాటులో తేవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లు రవి కల్వకుర్తి పట్టణంలో 100 పడకల హాస్పిటల్ తెచ్చారని కానీ ఉన్న హాస్పిటల్ లో డాక్టర్లు అందరూ ఉన్న కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పిటల్ లో సీరియస్ కేసులను ప్రవేట్ హాస్పిటల్ కు పంపించడమే తమ పనిగా ప్రభుత్వ డాక్టర్లు. అందులో పని చేసే నర్సులు. సిబ్బంది. పెట్టుకున్నారని కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ ను ప్రైవేట్ హాస్పిటల్ గా మార్చారని డబ్బు సంపాదనే లక్ష్యంగా కొందరు ప్రభుత్వ డాక్టర్లు నర్సులు పనిచేస్తున్నారని. పేదలకు మాత్రం వైద్యం అందడం లేదని ఎన్నో సంవత్సరాల నుండి ఎంతోమంది గర్భిణీలు. పిల్లలు చనిపోతున్న దానికి కారకులైన డాక్టర్లను నర్సులను తీసివేయడం లేదని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పిటల్ లో ఇది ఒక పెద్ద స్కామ్ గా మారిందని ప్రవేట్ దందా చేసుకునే డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్లకు ప్రైవేట్ హాస్పిటల్లో కల్వకుర్తి పట్టణంలోనే ఉండడంతో వీరు గర్భిణీ స్త్రీలను టార్గెట్ చేసుకొని వారిని భయాందోళనకు గురిచేసి తమ ప్రైవేట్ హాస్పిటల్ లకు పంపించుకోవడం కమిషనర్ల కోసం కొందరు నర్సులు కొందరు ప్రైవేటు వ్యక్తులు కక్కుర్తి పడి ప్రభుత్వ హాస్పిటల్ ను ఒక నరకంలో తయారు చేస్తున్నానని ఈరోజు ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన శ్యామల చావు ప్రభుత్వ హత్య అని ఆవె కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డబల్ బెడ్ రూమ్ ఇప్పించాలని ఆమె పిల్లల చదువుల కోసం ప్రభుత్వం సహాయం చేయాలని 50 లక్షల ఎడ్యుకేషన్ ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో ఎన్నో సంవత్సరాల నుండి డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల వందల మంది గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు చనిపోతున్న కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ ప్రైవేట్ డాక్టర్ల గుప్పెట్లో వెళ్లిందని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ప్రాణాలు ఇంకోసారి డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ. ఎంపీ మల్లురవి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాటుపడాలని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

## ఢిల్లీ గులాం లకు మూటలు పంపే బడ్జెట్ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఢిల్లీ గులాంలకు ముటలు పంపే బడ్జెట్ అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుందన్నారు. అబద్ధపు ప్రచారంతో ఆరు గ్యారంటీలకు అనుబంధంగా 420 హామీలిచి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ,మంత్రులు, ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యంకా దని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. 2025ు 2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి అని కాంగ్రెస్ పార్టీ అబద్ధానికి ప్రతిరూపమన్నారు. తెలంగాణ రైతాంగానికి వృద్ధులకు, వితంతువులకు విద్యా వ్యవస్థకు ఏ విధమైన స్పష్టత లేని ప్రస్తుత బడ్జెట్ అన్నారు. నిరుద్యోగులకు ,నిరుపేదలకు సంక్షేమ కోసం కొత్త ప్రణాళికలు లేని బడ్జెట్ అన్నారు. 2024ం -2025 సంవత్సరంలో బీసీల సంక్షేమం కొరకు తొమ్మిది వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు చేసి ఎంత మాత్రం ఖర్చు చేయకుండా ప్రస్తుతం 2025ం-2026 లో 11 వేల కోట్లు కేటాయిస్తూ ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు

# సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి



**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్...**

**-బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో సమావేశం..**

**రాజన్న సిరిసిల్ల, మార్చి -19 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ)**

సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.ఖరీఫ్, రబీ సీజన్ రైస్ అప్పగింత, బ్యాంక్ గ్యారంటీ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లు రబీ సీజన్ 2023-24లో దిగుమతి చేసుకున్న ధాన్యం-2,56,343 టన్నులు , మొత్తం బియ్యం 1,74,313 ఇవ్వాల్సి ఉండగా, 1,43,656 టన్నులు ఇచ్చారు.అలాగే ఖరీఫ్ 2024-25 -దిగుమతి చేసుకున్న ధాన్యం-2,11,572 , మొత్తం బియ్యం- 1,42,150 ఇవ్వాల్సి ఉండగా ఇప్పటిదాకా 21,103 ప్రభుత్వానికి అందజేశారు.ఆయా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరితగతిన అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. వారు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తి చేయడంలో రైస్ మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



**వేములవాడ మార్చి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**

బుధవారం రోజున వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నిన్నటి రోజు బిల్ పాస్ కావడం చాలా సంతోషకరమైన విషయం 30 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ కోసం కొట్లాడుతున్న వారు నిన్నటి రోజు వారి కళ నెరవేరినందుకు దీనికి సహకరించిన పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ నరసింహ ధన్యవాదాలు తెలుపుతూ వర్గీకరణ మూడు భాగాలుగా జనాభా ను బట్టి వర్గీకరణ చేయడం దానికి అందరూ సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి...



**-మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్...**

**హుజురాబాద్, మార్చి 19( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి చేకూరుతుందని మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల హుజురాబాద్ పట్టణంలో గల 30 వ వార్డులోని విద్యానగర్ లో నూతన సిసి రోడ్డుకు 10 లక్షల రూపాయల నిధులను మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ అభ్యర్థన మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఎస్డిఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ నిధులతో రోడ్డును పెండోట సుధాకర్ ఇంటి నుండి పోరండ్ల సమ్మయ్య ప్లాటు వరకు నూతన సిసి రోడ్డు నిర్మించి పూర్తి చేశారు. మంగళవారం సిసి రోడ్డును కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో పాటు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ, , వర్క్ ఇన్స్పెక్టర్ మోటపోతుల వినయ్, మండల అధ్యక్షుడు కిరణ్ లు సందర్శించి రోడ్డు నాణ్యతను గమనించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అడిగిన వెంటనే నా అభ్యర్థనను విని ఎస్డిఎఫ్ నిధులను మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంకా మంచి పనులు జరగాలని, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీనివాస్ పటేల్, రేణికుంట్ల సందీప్, ఎర్ర రమేష్, చిట్యాల రేవంత్, మంద బిక్షపతి ( కేఆర్ టైలర్), వార్డు ప్రజలు వంగల సతీష్ బాబు, సబ్బని శివాజీ, తాడూరి రామస్వామి, అక్కోజు కృష్ణ, పబ్బు ఐలయ్య, చిట్టి లక్ష్మారెడ్డి, కొమురవెల్లి సత్యనారాయణ, చందా జగదీశ్వర్, ముశం శ్రీనివాస్, యాంసాని శశిధర్, 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు, మాడిశెట్టి సమ్మయ్య, పోరండ్ల సమ్మయ్య తో పాటు వార్డు ప్రజలు, కాంట్రాక్టర్లు సంపత్, నవీన్, వార్డు మున్సిపల్ జవాన్ ప్రతాప రాజు, వార్డు ఆఫీసర్ రమేష్, మున్సిపల్ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెట్ పరీక్షలో 70వ ర్యాంక్ సాధించిన దొడ్ల లిఖిత...



**ఇల్లంతకుంట మార్చి 19 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన దొడ్ల రేఖ-దేవేందర్ గౌడ్ ల చిన్న కూతురు దొడ్ల లిఖిత బుధవారం వెలువడిన గేట్ 2025పరీక్ష ఫలితాల్లో సైకాలజీ విభాగంలో అలిండియా స్థాయిలో 70వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది.ప్రస్తుతం ఢిల్లీలో డిఆర్డీఓలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల లిఖితకు పలువురు అభినందనలు తెలిపారు.

# క్వింటాల్ పత్తి రూ. 7150..

**జమ్మికుంట, మార్చి 19( మన వార్త):**

జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ లో బుదవారం క్వింటాల్ పత్తి ధర రూ .7150 పలికింది.మార్కెట్ యార్డుకు 05 వాహనాలలో107 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ.7150, కనిష్ట ధర రూ .6000 పలికింది.క్రయ విక్రయాలను మార్కెట్ చైర్మెన్ స్వప్నా సదానందం పర్యవేక్షించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కలెక్టర్ సాయం



**-రూ. 50 వేల చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా......**

**రాజన్న సిరిసిల్ల, మార్చి -19 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**

అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి కాలిపోయిన బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అండగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా కు చెందిన ఏ. కైక కు సంబంధించిన పూరి గుడిసె మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. దీంతో ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం కూలర్ ఇతర సామాగ్రి కాలి, పాడైపోయాయి. తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బాధిత కుటుంబానికి రూ. 50 వేల చెక్కు ను అందజేశారు. తమను ఆదుకున్న కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు



**-కలెక్టర్ సందీప్ కుమార్...**

**-అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పరిశీలన...**

**వేములవాడ, మార్చి -19 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్)**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని %ూనూ=% లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు. పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు.మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీరులు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట



**-సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత...**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి...**

**గజ్వేల్ మార్చు 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ కుంట నర్సారెడ్డితో కలసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయి%శీ%చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు కుమార్, చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, వూడెం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో పేదల సంక్షేమానికి పెద్దపీట



**-ఆరు గ్యారెంటీలకు రూ 56084 కోట్లు కేటాయింపు...**

**-అభివృద్ధి, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ...**

**గజ్వేల్ మార్చు 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 56084 కోట్లు ఆరు గ్యారంటీలకు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రూ 304965 లక్షల కోట్లతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టగా, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ నీటిపారుదల రంగానికి రూ 23373 కోట్లు, వ్యవసాయంకు రూ 24439 కోట్లు వర్తింపచేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా బిసి సంక్షేమానికి రూ 11405 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ 40232, ఎస్టి సంక్షేమానికి రూ 17 169 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ 3591 కోట్లు, చేనేత రూ 371 కోట్లు కేటాయించడంతోపాటు పాటు విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక శాఖలకు ప్రాముఖ్యత కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా రైతుల నుండి సన్నధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత, వడ్డీ లేని రుణాలు, మహిళ సంక్షేమం, కార్మిక, పర్యాటక, గృహజ్యోతి పథకాలతో పాటు బియ్యం రాయితీకి రూ 3 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి రూ 600 కోట్లు కేటాయించగా, యువత, విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో యంగ్ ఇండియా, రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ 2900 కోట్లు కేటాయించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకున్నట్లు వివరించారు.

# మొసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-సిఐ వరంగంటి రవి...**

**జమ్మికుంట, మార్చి 19( మన వార్త ప్రతినిధి):**

మొసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ రవి తెలిపారు.జమ్మికుంట నగరంలో బ్యాంకు మోసాలు ఏటీఎం దొంగతనాలు జరుగుతున్న సందర్భంలో ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండడంతో పాటు వారికి సంబంధించిన మొబైల్ ఎటిఎం పిన్ నెంబర్లు, ఓటిపి పాస్వర్డ్ లు ఎవరికి షేర్ చేయకూడదన్నారు. అలాగే తెలిసిన వారికి కూడా ఏటీఎం కార్డులు ఇవ్వకూడదు పిన్ నంబర్ రహస్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఏటీఎం పిన్ ఎవరితోనూ పంచుకోకండి,పిన్ నంబర్ టైప్ చేస్తున్నప్పుడు కీ ప్యాడ్‌ను చేతితో కవర్ చేయండి,అనుమానాస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్త ఉండాలి,ఏటీఎం దగ్గర అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను గమనించాలనీ,ఎవరైనా మీ సహాయం అవసరమని చెప్పినా, లేదా సహాయం చేస్తామని చెప్పినా అప్రమత్తంగా అతిజాగ్రతగా ఉండాలని అని సీఐ సూచించారు.